# చాకలి ఐలమ్మ పోరాటస్ఫూర్తితో ముందుకు సాగుదాం

● మల్లవరం సర్పంచ్ కటిక కిరణకుమార్



ఖమ్మం/ తల్లాడ/ సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్)

భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన వీర నారి చాకలి ఐలమ్మ అని మల్లవరం సర్పంచ్ కటిక కిరణ్ కుమార్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా తల్లాడ మండల పరిధిలోని మల్లవరం గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిరణ్ కుమార్ మాట్లాడుతూఅన్యాయానికి అణచివేతకు ఐలమ్మ చూపిన తెగువ ధైర్యం నేటి తరానికి ఆదర్శం కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దారావత్ యశోద, డి. శ్రీనివాసరావు, ఫీల్డ్ అసిస్టెంట్ పుల్లారావు,తల్లాడ మండల ఎస్టి సెల్ అధ్యక్షుడు భూక్యా అంజయ్య,గ్రామ పెద్దలు పంచాయతీ మట్టి వర్కర్స్ పాల్గొని చాకలి ఐలమ్మ కి నివాళులర్పించారు.

# ఐలమ్మ జయంతికి ఘన నివాళి అర్పించిన సర్పంచ్ పెరిక నాగేశ్వరావు



ఖమ్మం/ తల్లాడ సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్)

తల్లాడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో వీరనారి చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరావు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ పెరిక నాగేశ్వరావు మాట్లాడుతూ పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం చిట్యాల ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగానిలిచిపోయిందన్నారు. ఆమె ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు.ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీధర్ రాజు, ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మ రెడ్డి, వీడీసీ చైర్మన్ రామక్రిష్ణ రెడ్డి, వార్డు మెంబర్స్ సరికొండ శ్రీనివాసరాజు, ముకర. దొనేష్,కమల్ పాషా,సీనియర్ జర్నలిస్ట్ మునుకూరు అప్పి రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది చంద్ పాషా, వేలాద్రి, బాబు రావు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న వైరా ఎస్సై పుష్పాలు రామారావు

● శిథిలా స్థితిలో ఉన్న ఓ వృద్ధురాలి గృహ పునర నిర్మాణానికి 20 వేలు రూపాయలు చేయూత..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ వైరా/ సెప్టెంబర్ 26 ( అక్షరం న్యూస్)

వైరా మండలం పాలడుగు గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలు మోదుగు చుక్కమ్మ నివాసగృహం శిథిలాస్థితిలో ఉండగా విషయం తెలుసుకున్న వైరా ఎస్సై పుష్పాల రామారావు 20 వేల రూపాయల ఇంటి నిర్మాణానికి కావలసిన మెటీరియల్ లను అందించి గృహాన్ని పునర నిర్మాణాన్ని చేపట్టారు.. ఆ వృద్ధురాలు ఎస్సై పుష్పాల రామారావుని హద్దుకొని కన్నీరు పెట్టుకుంది. వృద్ధురాలి కి అండగా నిలిచిన ఎస్ఐ ని కుమారుడు గోవిందరావు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై రామారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్న కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవాలని చేయూతనందించాలని స్థానిక గ్రామస్తులకు మరియు యువతను తెలియజేశారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ



ఖమ్మం/ సాఫ్ట్ రిపోర్టర్ / వైరా సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ 6వ వార్డులోని అంగన్వాడీ కేంద్రాన్ని మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని వసతులు, పిల్లలకు అందుతున్న సేవలను పరిశీలించారు. పిల్లల సంరక్షణ, పోషకాహారం మరియు మౌలిక వసతులపై సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వం అందిస్తున్న .మెనూ ప్రకారం అందిస్తున్న విషయాలు అడిగి తెలుసు కున్నారు. పిల్లలు డ్రెస్ విషయం లో కూడా శ్రద్ధ వహించి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని తెలిపారు అనంతరం రికార్డులను పరిశీలించి ఎంతమంది పిల్లలు ఉన్నారు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ వర్కర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు అనంతరం ఆరో వార్డులో ఉన్న డ్రైన్ కొలతలు వేయించి దగ్గరుండి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు లగడపాటి ప్రభాకర్ రావు తోటకూర శ్రీకాంత్ మున్సిపల్ వర్కర్ గజ్జల శీను తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముద్దుబిడ్డ వీర వనిత చాకలి ఐలమ్మ

● ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించిన తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి తల్లాడ మండల కాంగ్రెస్ కమిటీ



ఖమ్మం/ స్టాపర్ రిపోర్టర్ తల్లాడ/ సెప్టెంబర్. 26 (అక్షరం న్యూస్)

చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శనివారం తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుండేటి వీరారెడ్డి, మండల కమిటీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతు..**

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ పోరాటంలోలి లిచాకలి ఐలమ్మ పోషించిన పాత్ర చిరస్మరణీయమన్నారు. నాటి నిజాం పాలనలోని నిరంకుశత్వానికి, దొరల పెత్తందారీ వ్యవస్థకు ఎదురొడ్డి నిలిచిన ధైర్యశాలి ఐలమ్మ అన్నారు.ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ, తన కుటుంబం సైతం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ వెనుకడుగు వేయకుండా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆమె పోరాట స్ఫూర్తి, ఆత్మగౌరవం, ధైర్యసాహసాలు తరతరాలకులి లిఆదర్శంగా నిలుస్తాయన్నారు.

ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తాళ్ల జోసెఫ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మారెళ్ల మల్లికార్జునరావు, పగడాల లచ్చిరెడ్డి, కోడూరు రాము, చారీ, మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేశవాపురం గ్రామంలో గణనాధునికి వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ ప్రత్యేక పూజలు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం కేశ్వాపురం గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన గణనాథుడి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈరోజు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ , కేశ్వాపురం ఉపసర్పంచ్ సాదం. రమేష్ పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఆశీస్సులు పొందుతూ గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని గణనాథుని ఆశీస్సులతో గ్రామంలో శాంతి, సౌభ్రాతృత్వం అభివృద్ధి వెల్లివిరియాలని వారు కోరుకున్నారు. అనంతరం ఉప సర్పంచ్ సాదం రమేష్ శాలువాతో వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ ని సత్కరించారు.ఈ కార్యక్రమంలో చిన్నంశెట్టి శ్రీనివాసరావు, కాపా మహేష్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు భూతం కృష్ణార్జున, చిన్నంశెట్టి శ్రీకాంత్, షేక్ జమాల్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నల్లగొండలో జరుగుతున్న రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి




ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్)

తల్లాడ స్థానిక దొడ్డ కృష్ణయ్య భవనంలో సీపీఎం మండల కమిటీ సమావేశం పులి కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ పాల్గొని మాట్లాడారు.దేశవ్యాప్తంగా రైతులు కార్పొరేటీకరణ, విదేశీ వాణిజ్య ఒప్పందాల వల్ల తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని మాదినేని రమేష్ అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, ప్రభుత్వ విధానాలపై నల్లగొండలో నవంబర్ 15 నుంచి 18 వరకు జరిగే రైతు సంఘం జాతీయ మహాసభల్లో విస్తృతంగా చర్చించి, భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తారని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రస్తుతం లాభదాయకంగా ఉన్న పామాయిల్ సాగును ప్రోత్సహిస్తూ రైతులను ఆ దిశగా ప్రోత్సహించారని ఆయన పేర్కొన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం విదేశీ దిగుమతులపై సుంకాన్ని తగ్గించడంతో ప్రస్తుతం పామాయిల్ రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల వ్యవసాయ రంగం దెబ్బతింటోందని, కార్పొరేట్ విధానాలను ప్రోత్సహించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మాదినేని రమేష్ విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని, రైతుల ప్రయోజనాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో అఖిల భారత రైతు సంఘం జాతీయ మహాసభలను విజయవంతం చేయడానికి రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రైతుల సమస్యలను జాతీయ స్థాయిలో చర్చించేందుకు ఈ మహాసభలను జయప్రదం చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి రైతుల సమస్యలపై హెచ్చరిక పంపాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మాచర్ల భారతి, డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్ రావు, కళ్యాణపు కృష్ణయ్య, సత్తెనపల్లి నరేష్, సేలం ఫకీరమ్మ, చల్లా నాగేశ్వరరావు, ఐలూరి రామిరెడ్డి, కట్టా దర్గయ్య, పులి వెంకట నరసయ్య, వేడి బిక్షం, కర్లకంటి శ్రీనివాసరావు, పారసోని వెంకటయ్య, గండమాల ఆనందరావు, పారసాని లత, అనుమోలు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పూలే నిజమైన మహాత్ముడు

● సామాజిక విప్లవకారుడు సమ సమాజ స్వప్నికుడు

● ఆశయ సాధన కోసం పోరాడాలి..

● ఠాగూర్ విద్యాసంస్థల అధినేత

● సంక్రాంతి రవి కుమార్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ వైరా సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్)

మహాత్మ జ్యోతిబాపూలే స్థాపించిన సత్యశోధక్ సేవ సమితి సెప్టెంబర్ 24,153 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వైరా విక్రమ్ భవన్ లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ , కుల నిర్మూలన సదస్సు కులాంతర వివాహం చేసుకున్న దంపతులు సన్మానించడం జరిగింది సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కార్యదర్శి షేక్ లాల్మియా అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య వక్తగా వైరా పట్టణ ఠాగూర్ విద్యాసంస్థల అధినేత సంక్రాంతి రవి కుమార్ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి సి వై పుల్లయ్య మాట్లాడుతూ1873 సెప్టెంబర్ 24 సత్యశోధక్ సమాజ్ పుట్టినరోజు, 153 సంవత్సరాలు గడిచిన సందర్భంగా ఇది బహుజనులకు పండుగ రోజు గా అభివర్ణించారు. భారత తొలి సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిబాపూలే పుట్టినరోజును కూడా జరుపుతారు. ఆనాడు ఈ సప్తశోధ ఉద్యమం ద్వారా పూలే శూద్ర అతిశూద్ర వర్గాలను బ్రాహ్మణీయ దోపిడీ నుంచి విముక్తం చేసేందుకు నిశ్చయించుకున్నాడు కాంగ్రెస్ కంటే ముందు ఈ సంస్థ పుట్టినది బహుజనులను హేతువాదం వైపు విముక్తి వైపు నడిపించింది అతని భార్య సావిత్రిబాయి 1848 లోనే తొలిసారిగా బాలికల పాఠశాల ప్రారంభించింది. విద్య ఉద్యోగాల రిజర్వేషన్ల కోసం అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన పూలే దంపతులు వేసిన ప్రతి అడుగు తోలి అడిగే పూలే ప్రతి కదలిక సామాజిక విప్లవాన్ని తీసుకొచ్చింది ఆనాడు. శూద్ర అతిశూద్ర వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీల ఐక్యతకు ఆయుధాన్ని అందించింది మహాత్మాపూలే సత్యం వెలుగు ఉద్యమం సత్యాన్వేషణకు ఆరని వెలుగులా ముందుకొచ్చింది ఆనాడు అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ పూలే పోరాట స్ఫూర్తిని అందుకున్నారన్నారు. పూలే గొప్ప సామాజిక విప్లవ పితామహుడు అని విశ్వ మానవత్వాన్ని దాంక్షించాడని పోలే నిజమేనటువంటి మహాత్ముడని కొనియాడారు. శ్రమించే రైతు కూలీల శ్రమ అవిద్య అజ్ఞానానికి మద్యం వల్ల తీవ్రమైన నష్టాలకు కారణమన్నారు అందుకే మార్పు రావాలని దోపిడి వ్యవస్థ,సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ కార్యవర్గ సభ్యులు పాశంఅప్పారావు వెలదండి బాబు కొండే వెంకటేశ్వర్లు డి శ్రీనివాసరావు తడికమల్ల సీతారాములు గోగుల సోములు ఏడుకొండలు కంకణాలపెద్ద ఎంకటి తడికమల్ల వెంకన్న జోజి నాగేశ్వరరావు అశోక్ నాగూర్ మునిషా బేగం తల్లాడ మండలం మల్లవరం ఉప సర్పంచ్ గుర్రం యశోద రమ్యతదితరులుపాల్గొన్నారు.

## గంగమ్మ ఒడికితరలి...వెళ్తున్న భారీ వినాయకుడు

- లడ్డు వేలం రూ.60,116



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) సెప్టెంబరు 26: రఘునాథపల్లి మండలంలోనే గత 35 సంత్సరాల నుండి అతి పెద్ద వినాయక విగ్రహన్ని మండలకేంద్రంలోనిబ్యాంకు స్ట్రీట్ లో నెలకొల్పడం, 13వ రోజుననే నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తుంది. మండల కేంద్రంలో 13 రోజుల పాటు పూజలందుకున్న వినాయకుడి లడ్డు కోసం శనివారం సాయంత్రం వేలం నిర్వహించగా మండల కేంద్రానికి చెందిన కర్రె రాకేష్ రూ.60,116కు లడ్డును దక్కించుకున్నాడు. భారీ వినాయక విగ్రహన్ని క్రేన్ సహాయం తో పూలతో అలంకరించిన వాహనంలోకి తరలించారు. కమిటీ సభ్యులతో పాటు యువకులు ఉత్సాహంగా బ్యాండు మేళాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో కోళ్ల సాయికుమార్ గౌడ్, బొల్లం అజయ్. గందె ప్రదీప్, కల్వగూరి హరినాథ్. శివ. అనిల్, రామగుండం నరేష్, జంగిలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎం కార్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



మంచిర్యాల జిల్లా/ మందమర్రి, సెప్టెంబర్ 26/అక్షరం న్యూస్ –:

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో తెలంగాణ వీరనారి, సాయుధ పోరాట యోధారణి వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ హాజరయ్యారు. ముందుగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ. దొరల దౌర్జన్యాలకు తలవంచక, రజాకారుల పెత్తనానికి భయపడక, అన్యాయానికి ఎదురునిలిచి అనగారిన ప్రజల గొంతుకగా మారిన ధీరవనిత ఆమె. అటువంటి గొప్ప యోధురాలి జయంతి వేడుకలను జీఎం ఆఫీసులో జరుపుకోవడం మనందరికీ ఎంతో సంతోషకరం, గర్వకారణం అని అన్నారు.?ప్రజాస్వామ్య పోరాటాలకు మార్గదర్శి చాకలి ఐలమ్మ నేటి యువత, ముఖ్యంగా మహిళలు ఆమె ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి. మన సమాజంలో న్యాయం, సమానత్వం కోసం పనిచేస్తూ, కష్టపడే తత్వానికి గుర్తింపునివ్వడమే మనం ఆమెకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం, జి.ఎల్. ప్రసాద్, ఏఐటియుసి బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, డి జి ఎం (పర్సనల్) సిహెచ్.అశోక్, సీఎం ఓ ఏ ఐ జాయింట్ సెక్రటరీ కె.రవి, ఏరియా ఇంజనీర్ (ఈ అండ్ ఎం) బాలాజీ భగవతి జ, ఏజీఎం (ఎఫ్ అండ్ ఏ) ఆర్.వి.ఎస్. ఆర్. కె. ప్రసాద్, డి జీ ఎమ్ (సర్వే) భూక్య దేశాయ్, ఎస్ అండ్ పిసి ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ పి ఓ (పర్సనల్) ఎం.కార్తీక్, డి వై ఎఫ్ ఎం (ఎఫ్ అండ్ ఏ) ఏ. సరిత, ఏఐటియుసి (ఫిట్ సెక్రటరీ) జిఎం ఆఫీస్, గీతిక, జిఎం ఆఫీస్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## తడి హిప్పరగా లో ఆసరా పెన్షన్ల వెరిఫికేషన్ పరిశీలన



మద్నూర్ / సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

మద్నూర్ మండలం తడి హిప్పరగా గ్రామంలో ఆసరా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పెన్షన్ వెరిఫికేషన్ ప్రక్రియను అధికారులు చేపట్టారు. గ్రామంలో పెన్షన్‌కు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు, అర్హతకు సంబంధించిన సమాచారాన్ని అధికారులు పరిశీలించారు. దరఖాస్తుదారుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆసరా పెన్షన్ అందేలా ప్రక్రియను కొనసాగించారు.

గ్రామస్థులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు సక్రమంగా అందేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ వెరిఫికేషన్ కార్యక్రమంలో మండల ఎంపీఓ సత్యనారాయణ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ జ్యోతి , గ్రామ సర్పంచ్ అశ్విని సుదర్శన్ కులకర్ణి పాల్గొన్నారు.

### రోస్టర్ సవరణ సాధన కోసం అక్టోబర్

# 4న మాల విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగుల సభ



కరీంనగర్/జమ్మికుంట/, సెప్టెంబర్ 26/అక్షరం న్యూస్:

రోస్టర్ సవరణ సాధన కోసం అక్టోబర్ 4వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న మాల విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగుల సభను విజయవంతం చేయాలని మాల స్టూడెంట్స్ జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్ రావు పిలుపునిచ్చారు.సభకు విస్తృత ప్రచారం కల్పించేందుకు నిన్న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ నుంచి మాల స్టూడెంట్స్ జేఏసీ ఆధ్వర్యంలో ప్రచార యాత్ర ప్రారంభమైంది. ఈ ప్రచార యాత్రలో భాగంగా వివిధ జిల్లాల్లో పర్యటిస్తూ ఆయా ప్రాంతాల్లో మాల సంఘాల నాయకులు, మాల ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులను కలిసి అక్టోబర్ 4న నిర్వహించనున్న సభ ఉద్దేశ్యాన్ని వివరిస్తున్నారు. రోస్టర్ సవరణ ద్వారా మాల సామాజిక వర్గానికి న్యాయం జరిగేలా సాధించాల్సిన అంశాలను ప్రజలకు వివరించి, సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరుతున్నారు. ఇందులో భాగంగా ఆయా ప్రాంతాల్లో సభకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేస్తూ ప్రచారం కొనసాగిస్తున్నారు.ఈ ప్రచార యాత్రలో భాగంగా శనివారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణ అంబేద్కర్ చౌరస్తాలో మాల స్టూడెంట్స్ జేఏసీ, మాల సంఘాల ఆధ్వర్యంలో సభ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి మాల స్టూడెంట్స్ జేఏసీ చైర్మన్ మాదాసు రాహుల్ రావు, మాల సంఘాల నాయకులు శీలం శ్రీనివాస్, నూతల శ్రీనివాస్, గూడెపు సారంగపని ఆధ్వర్యం వహించారు.ఈ సందర్భంగా మాదాసు రాహుల్ రావు మాట్లాడుతూ అక్టోబర్ 4న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న మాల విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగుల సభను రోస్టర్ సవరణ సాధన కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాల సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయంపై సభలో చర్చించి, రోస్టర్ సవరణ కోసం తమ డిమాండ్లను బలంగా వినిపించనున్నట్లు పేర్కొన్నారు.హుజురాబాద్ నియోజకవర్గం నుంచి మాల విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మాల సంఘాల నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో ఉస్మానియా యూనివర్సిటీకి తరలివచ్చి అక్టోబర్ 4న జరిగే సభను విజయవంతం చేయాలని రాహుల్ రావు కోరారు. ప్రచార యాత్రకు మాల ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదాసు సునీల్, సిరిమల్లె రాజు, శీలం రాజు, మద్దూరి శ్రీనివాస్, కోడం రాజబాబు, భోగం చిరంజీవి, న్యాత గంగాధర్, జెట్టి సారంగపని, మేదరి నరేందర్, తాడేం సతీష్, కోడెం చోటే, వోరేం రవీందర్, కడబండ ప్రవీణ్ కుమార్, భోగం పేతురు, వోరేం సాగర్, వోరేం నాగరాజు, వోరేం సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలు, మేకలకు బీమా పరిహారం రూ.20 వేలకు పెంచాలి

- జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య..
- సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలి..
- ఓటరు జాబితాలు సిద్ధం చేసుకోవాలి: షీప్ ఏడీ బాలకిషన్..



హనుమకొండ జిల్లా/ భీమదేవరపల్లి/ సెప్టెంబర్ 26/అక్షరం న్యూస్:- గొర్రెలు, మేకలు, పాడి గేదెలకు బీమా సౌకర్యం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం (జీఎంపీఎస్) పోరాటాల ఫలితమేనని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య అన్నారు. శనివారం ముల్కనూర్‌లోని స్వాతంత్ర్య సమరయోధుల భవన్‌లో జీఎంపీఎస్ మండల అధ్యక్షుడు ఆదరి రవీందర్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా (ఏఐసీ) ద్వారా విజయ డెయిరీ, గొర్రెల అభివృద్ధి సంస్థల ఒప్పందంతో తొలిదశలో 71 వేల గొర్రెలు, మేకలకు బీమా కల్పించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందన్నారు. అయితే ఒక్క గొర్రెకు రూ.88 ప్రీమియం చెల్లించి కేవలం రూ.3 వేల పరిహారం అందించడం సరిపోదని పేర్కొన్నారు. బీమా పరిహారాన్ని రూ.20 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. బీమా పథకాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే అమలు చేయాలని కోరారు.

### పదేళ్లుగా ఎన్నికలు లేవు..

జిల్లా షీప్ ఏడీ బాలకిషన్ మాట్లాడుతూ గొర్రెలు, మేకల పెంపకందారుల ప్రాథమిక సహకార సంఘాల పదవీకాలం ముగిసి పదేళ్లు గడుస్తున్నా ఎన్నికలు నిర్వహించలేదన్నారుగతంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరిగే ఎన్నికలు ప్రస్తుతం సహకార చట్టం పరిధిలోకి వచ్చాయని తెలిపారు. సహకార శాఖ అనుమతితో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని సొసైటీలు వెంటనే ఓటరు జాబితాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు.సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం ద్వారా సభ్యులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లను త్వరగా పూర్తి చేసుకోవాలని బాలకిషన్ సూచించారు.కార్యక్రమంలో బండారి నారాయణ, హాజర రవి, మేకల వెంకన్న, గద్ద కుమారస్వామి, గుంటి ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా 'గో గ్రీన్' ర్యాలీ




మద్నూర్ / సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాల జుక్కల్ ఆధ్వర్యంలో 'గో గ్రీన్' ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రముఖ వీధుల గుండా కొనసాగింది.ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని వివరించారు.కళాశాల ప్రిన్సిపాల్ శ విజయలక్ష్మి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. నేటి తరం విద్యార్థులు పర్యావరణంపై అవగాహన పెంచుకుని, సమాజంలో మార్పు తీసుకురావడంలో భాగస్వాములు కావాలని సూచించారు.కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ ఆర్. బాలాజీ మాట్లాడుతూ చెట్ల పెంపకం, కాలుష్య నియంత్రణ, పరిశుభ్రమైన పరిసరాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమేశ్, సాయిలు, కుమారస్వామి, వాలీందర్, నాయక్, సంతోష్, శ్రీధర్, నాగరాజ్, రామ్ నాయక్, సత్యం, సౌజన్య తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొని పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు సందేశాన్ని అందించారు.



## నాలుగో వార్డ్ లో నూతన విద్యుత్ లైన్ ను పనులను ప్రారంభించిన కౌన్సిలర్ వేముల శ్రావణి రత్నాకర్



ఖమ్మం/ స్టాపర్ రిపోర్టర్ వైరా/ సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ లో ఉన్న వైరా రిజర్వాయర్ బతుకమ్మ ఘాటు వద్దకు వార్డు కౌన్సిలర్ వేముల శ్రావణి రత్నాకర్ ప్రతిపాదనల మేరకు నూతన విద్యుత్ లైన్ ను ఏర్పాటు చేసేందుకు పనులను ప్రారంభించారు. ఈ పనులను కౌన్సిలర్ వేముల శ్రావణి తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వేముల శ్రావణి మాట్లాడుతూ పర్యాటకుల సౌకర్యాల కోసం మరియు బతుకమ్మ ఘాటు వద్ద విద్యుత్ వెలుగులు నింపేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రావు, సుధీర్,మార్కెట్ చైర్మన్ బోళ్ల గంగారావు, జిల్లా కాంగ్రెస్ మెడికల్ అధ్యక్షులు డాక్టర్ కాప మురళీకృష్ణ కౌన్సిలర్ పనితీ సైదులు, మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సేలం చంద్రశేఖర్ రెడ్డి సీతారాములు ముల్లపాటి సీతారాములు, ఉండు శ్యాంబాబు వీరయ్య, పాలేటి నరసింహారావు వద్దంటూ మేర విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers,
RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609

## చాకలి ఐలమ్మ జయంతికి ఘన నివాళి అర్పించిన.. తల్లాడ తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి

- సామాజిక న్యాయం సమానత్వం ఆత్మగౌరవమే ఆమె నినాదాలు. ..



ఖమ్మం/తల్లాడ టౌన్ సెప్టెంబర్ 26( అక్షరం న్యూస్)
తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యానికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ.అణగారిన వర్గాల కోసం,పేదల భూమి కోసం, అన్యాయానికి వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.ఎన్ని కష్టాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా ధైర్యంగా పోరాడిన ఐలమ్మ స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకం. సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఆమె చూపిన పోరాట పటిమను స్మరించుకుంటూ తల్లాడ ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయంలో తాసిల్దార్ టి. కరుణాకర్ రెడ్డి నేతృత్వంలో ఆమె జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ,ఆర్ ఐ లు,ఆ కార్యాలయ మినిస్టీరియల్ సిబ్బంది,సహ సిబ్బంది,రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాపూర్ లో భూ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



జ్యోతినగర్, ఎన్టీపీసీ సెప్టెంబర్ 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చేపట్టిన భూ భారతి భూ పునఃసర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం తహసీల్దార్ రవీందర్‌రావు కోరారు.రామగుండం మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో శనివారం రైతులకు భూ భారతి భూ పునఃసర్వేపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రవీందర్‌రావు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపడుతున్న భూ పునఃసర్వే ద్వారా భూముల హద్దులు స్పష్టంగా నమోదవుతాయని తెలిపారు. దీనివల్ల భూ వివాదాలకు పరిష్కారం లభించడంతో పాటు భూ రికార్డులు మరింత పారదర్శకంగా మారతాయని పేర్కొన్నారు.రైతులు భూ పునఃసర్వే ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొని, సర్వే సిబ్బందికి అవసరమైన సహకారం అందించాలని కోరారు. తమ భూములకు సంబంధించిన వివరాలు, హద్దులను పరిశీలించుకోవడంతో పాటు ఏవైనా అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మూడో డివిజన్ కార్పొరేటర్ వడ్లూరి రవి, మండల సర్వేయర్ సురేష్‌కుమార్, ఆర్ఐ రాజేందర్, జీపీఓ రవీందర్‌తో పాటు మల్కాపూర్ రెవెన్యూ పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ కి ఘన నివాళి అర్పించిన తల్లాడ తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి



తల్లాడ సెప్టెంబర్ 26, ( అక్షరం న్యూస్)
తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యానికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ.అణగారిన వర్గాల కోసం,పేదల భూమి కోసం, అన్యాయానికి వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.ఎన్ని కష్టాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా ధైర్యంగా పోరాడిన ఐలమ్మ స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకం. సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఆమె చూపిన పోరాట పటిమను స్మరించుకుంటూ తల్లాడ ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయంలో ఎమ్మార్వో కరుణాకర్ రెడ్డి నేతృత్వంలో ఆమె జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తల్లాడ తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి,ఆర్ ఐ లు,ఆ కార్యాలయ మినిస్టీరియల్ సిబ్బంది,సహ సిబ్బంది,రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నార్గూడెం గ్రామంలో చేయూత లబ్ధిదారుల ఇళ్లను ఆకస్మికంగా అదనపు కలెక్టర్ డా. శ్రీజ తనిఖీ..





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్)
తల్లాడ మండలం అన్నార్గూడెం గ్రామ పంచాయతీని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్), ఖమ్మం డా. శ్రీజ ఆకస్మికంగాశనివారం సందర్శించారు. చేయూత పథకం నూతన లబ్ధిదారుల క్షేత్రస్థాయి తనిఖీలో భాగంగా గ్రామానికి విచ్చేసిన ఆమె, మహిళా లబ్ధిదారుని ఇంటికి నేరుగా వెళ్లి పెన్షన్ అర్హత ధృవపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా పరిశీలన చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీవో ఏ శ్రీధర్ రాజు , వెరిఫికేషన్ ఆఫీసర్ ఎండి తాజుద్దీన్, చేయూత ఫించన్ నూతన దరఖాస్తుదారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది. గ్రామస్తులు పాల్గొన్నారు.



## నాగ వెంకట కృష్ణ కి నివాళులర్పించిన సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు బిఆర్ఎస్ నాయకులు..



ఖమ్మం/ స్టాపర్ రిపోర్టర్ వైరా సెప్టెంబర్ 26 (అక్షరం న్యూస్)
వైరా మండలం కేజీ సిరిపురం గ్రామానికి చెందిన నంబూరు నాగ వెంకటకృష్ణ శనివారం గుండెపోటుతో మృతి చెందాడు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు మరియు బీఆర్ఎస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబంలో తల్లిదండ్రులను పరామర్శించి అనంతరం బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కుటుంబానికి అండగా ఉంటాము అధైర్య పడొద్దు అంటూ ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, వైరా మండల బిఆర్ఎస్ నాయకులు కొత్త వెంకటేశ్వరరావు, కారుకొండ బోసు,అప్పం సురేష్, రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు..

## కబడ్డీలో భారత్ గోల్డెన్ డబుల్

పురుషుల, మహిళల జట్ల జయకేతనం
రజతాలు గెలిచిన తజీందర్, సావన్

ఆసియా గేమ్స్‌లో భారత కబడ్డీ జట్లు పసిడి కూత పెట్టాయి. పురుషుల, మహిళల జట్లు స్వర్ణాలు నిలబెట్టుకొని ఈ ఆటలో తమకు ఎదురేలేదని మరోసారి చాటి చెప్పాయి. షూటింగ్‌లో పతక జోరును కొనసాగిస్తూ మహిళల 50 మీటర్ల రైఫిల్ 3పొజిషన్స్ జట్టు రజతం అందుకుంది. అథ్లెటిక్స్‌లో తజీందర్ పాల్ సింగ్ వరుసగా రెండు ఎడిషన్లలో గెలిచిన పసిడిని నిలబెట్టుకోలేకపోయినా వెండి పతకంతో మెరిస్తే.. ప్రాచి చౌదరి కంచు మోత మోగించింది. స్క్వాష్‌లో జోష్న చిన్నప్ప-సెంథిల్ కుమార్ కాంస్య పతకం రాబట్టగా.. యువ సంచలనాలు అనాహత్ సింగ్, అభయ్ సింగ్ ఫైనల్ చేరి స్వర్ణాలకు అడుగు దూరంలో నిలిచారు. అసలేమాత్రం అంచనాలే లేని మారథన్‌లో ఆర్మీ అథ్లెట్ సావన్ బర్వాల నెగ్గిన రజతం శనివారం భారత్ నెగ్గిన ఏడు పతకాల్లో అనూహ్య ఫలితం!

నగోయా (జపాన్): భారత కబడ్డీ జట్లు ఆసియా క్రీడల్లో తొడగొట్టాయి. పురుషుల, మహిళల జట్లు అంచనాలను అందుకుంటూ స్వర్ణ పతకాలు గెలిచి మరోసారి గోల్డెన్ డబుల్ సాధించాయి. ఫైనల్లో ఇరు జట్లూ ఇరాన్‌ను ఓడించి చాంపియన్లుగా నిలిచాయి. శనివారం ఉత్కంఠగా జరిగిన పురుషుల ఫైనల్లో భారత్ 40-34తో ఇరాన్‌పై గెలిచింది. తొలుత మహిళల జట్టు 37-34తో ఇరాన్ అమ్మాయిలపై విజయం సాధించింది. ఆసియాడ్‌లో అబ్బాయిలకు ఇది తొమ్మిదో స్వర్ణం కాగా.. అమ్మాయిలు వరుసగా నాలుగో పసిడి పతకం. ఫైనల్లో విజయం సాధించిన తర్వాత భారత క్రీడాకారులు వందేమాతర నినాదాల నడుమ విజయోత్సవ పరేడ్ నిర్వహించారు.

### అబ్బాయిల థ్రిల్లింగ్ విక్టరీ

పురుషుల ఫైనల్లో అత్యంత అనుభవజ్ఞుడైన ఆటగాడు పవన్ సెహ్రావత్ బరిలోకి దిగాల్సిన అవసరం లేకుండానే భారత్ విజయాన్ని అందుకోవడం విశేషం. హోరాహోరీగా సాగిన ప్రథమార్ధంలో ఇరాన్ అత్యంత దూకుడుగా ఆడి 18-17తో ఆధిక్యంలో నిలిచింది. అయితే విరామం తర్వాత భారత మేనేజ్‌మెంట్ పక్కా వ్యూహాన్ని అమలు చేసింది. టచ్ పాయిం ట్లు తెచ్చే రైడర్లు అర్జున్ దేశ్వాల్, దేవాంక్‌ను మాత్రమే దాడుల కు పంపగా, వారు మ్యాచ్‌ను మలుపుతిప్పేశారు. అదే సమయ ంలో ప్రారంభంలో రైడింగ్‌లో తడబడిన అస్లాం ముస్తఫాను డిఫెన్స్‌కు పంపి రక్షణ గోడను బలపరిచారు. ఈ వ్యూహంతో భారత్.. ఇరాన్‌ను ఆలౌట్ చేసి 29-24 ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత నెమ్మదిగా, వ్యూహాత్మకంగా సమయం గడుపుతూ ఆడి ఇరాన్ ఆటగాళ్లను ఒత్తిడిలోకి నెట్టి మ్యాచ్‌ను కైవసం చేసుకుంది.

### ఒత్తిడిని జయించిన మహిళల జట్టు

మహిళల ఫైనల్లోనూ భారత్ వ్యూహాత్మక ప్రదర్శన చేసింది. గ్రూప్ దశలోనే గుర్తించిన ఇరాన్ లెఫ్ట్ ఫ్లాంక్ బలహీనతను ఆసరాగా చేసుకుని రైడర్లు నికిత, కెప్టెన్ పూజ, సంజూ దేవి విరుచుకుపడ్డారు. ప్రథమార్ధంలో ఓ ఆలౌట్ సాధించిన భారత్ 22-16తో ముందంజ వేసింది. ద్వితీయార్ధంలో ఇరాన్ ప్లేయర్లు వేగంగా పాయింట్లు సాధించి భారత జట్టును ఆలౌట్ చేసి 27-28తో ఆధిక్యాన్నితగ్గించారు. నికిత స్వల్పంగా గాయపడినా తిరిగి మ్యాట్‌పైకి వచ్చి పోరాడగా.. చివర్లో ఒత్తిడికి లోనుకాకుండా పటిష్టమైన డిఫెన్స్‌తో సత్తా చాటిన భారత్ విజయం అందుకంది.

## లయన్స్ ఇంటర్నేషనల్ కొత్త జిల్లాగా ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెంజిల్లాలు

- జిల్లా 320ఈ బై పర్ కేషన్ విజయవంతం..
- డాక్టర్ కాప మురళీకృష్ణ



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ వైరా సెప్టెంబర్ 26 ( అక్షరం న్యూస్)
లయన్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ డిస్ట్రిక్ట్ 320 స్పెషల్ కన్వెన్షన్ లో 320 ఈ బై ఫర్గేషన్కు సంబంధించి ఓటింగ్ జరిగింది.97% పాజిటివ్ ఓటింగ్ ,కేవలం మూడు శాతం నెగిటివ్ ఓటింగ్ తో జిల్లా బై ఫర్ కేషన్ కు పాజిటివ్ సంకేతాలు వచ్చినవిఅని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఈరోజు వైరాలో సభ్యులకు తెలియజేశారు మిగిలిన కార్యక్రమాలు మల్టిపుల్లో ఇంటర్నేషనల్ లో పాసై తొందరలో జిల్లాకు జిల్లా కొత్తనెంబర్ ఇవ్వడం జరుగుతుందని పిడిజి డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు. నల్గొండలో జరిగిన జిల్లాలో ఉన్న క్లబ్బులో ఓటింగ్ ఉన్న సభ్యులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆయన తెలిపారు. ఓటింగ్లో లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా 4 ఓట్లు గ్రేట్ విజన్ క్లబ్ నుండి 3 ఓట్లుమరియు అవని క్లబ్ నుంచి 1ఓటు ను అనుకూలంగా ఓట్లువేయటం జరిగిందిఅని మురళీకృష్ణ తెలిపారు.జిల్లా బైపర్ కేషన్ కన్వెన్షన్ సంతోష కరమైన వాతావరణంలో చాలా గ్రాండ్గా సెలబ్రేట్ చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో.లయన్స్ క్లబ్ జిల్లా కమిటీ సభ్యులు వైరాలయన్స్ క్లబ్ వైరా సభ్యులు వైరా గ్రేట్ విజన్ క్లబ్బు సభ్యులు మహిళ అవనీ క్లబ్ సభ్యులు హర్షం ప్రకటించారు.

## సమాజంలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా

- పోరాడిన ఐలమ్మ చరిత్ర చిరస్మరణీయం..
- చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటితరానికి స్ఫూర్తిదాయకం..... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ఖమ్మం జిల్లా/ స్టాపర్ రిపోర్టర్ సెప్టెంబర్ 26 ( అక్షరం న్యూస్)
ఖమ్మం : సమాజంలోని అసమానతలకు ఎదురొడ్డి, వెట్టిచాకిరి, దోపిడీకి వ్యతిరేకంగా నిర్భయంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని , వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని శనివారం ఖమ్మం , వైరా రోడ్డులోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సమీపంలో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు . అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకల్లో కలెక్టర్ పాల్గొని, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా డాక్టర్ కేవీ కృష్ణారావు మాట్లాడుతూ ఐలమ్మ విగ్రహాన్ని హైదరాబాదు ట్యాంక్ బండ్ పై పెట్టాలని డిమాండ్ చేశారు . చాకలి ఐలమ్మభూ పోరాటం , తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తనదైన పాత్రను పోషించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు . ఆమె పోరాట పటిమ , ధైర్యసాహసాలు మహిళా శక్తికి ప్రతీకగా నిలిచాయని , నేటి తరానికి కూడా ఆమె జీవితం ఆదర్శప్రాయమని అన్నారు . కొత్త కొండ శ్రీలక్ష్మి మాట్లాడుతూ జనగం జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు . సమాజ హితం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను , వారి సేవలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి , వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు . తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని , మహిళా శక్తిని చాటి చెప్పారని కలెక్టర్ అన్నారు. ఆమె ఆశయాలు , పోరాట విలువలను స్మరించుకుంటూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి జి.జ్యోతి , దుంపటి నగేష్ , సట్టు వెంకటేశ్వర్లు , ఎడపల్లి భాస్కర్ , పడిగెల కృష్ణవేణి , కనతాల వెంకన్న , వల్లంకొండ కొండలు , ఎడపల్లి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .